# డామిట్... కథడ్డం తిరిగిందివాయ్!

మల్లిక్



"నాన్నా...."

"ఏరా?...."

"నాకు ఇంకో అమ్మ కావాలి...." గారాంగా అడిగాడు బుజ్జిగాడు.

విశ్వనాథం చిరునవ్వు నవ్వి మీసాలు మెలేస్తూ ఓరగా భార్య కమలవైపు చూశాడు. కమల మూతి ముప్పైవంకర్లు తిప్పి 'సంబడం' అంది. విశ్వనాథం పకాలుమని నవ్వాడు. విశ్వనాథం బుజ్జిగాడిని యింకో అమ్మ కావాలని అడగమని అలా అడిగినప్పుడు ఒక చాక్లెట్ ఇచ్చి కమలను ఏడి ంచేవాడు. వాడు కమల ఏదైనా తనకు నచ ) పని చేసినప్పుడు విశ్వనాథం దగ్గరికి వచ 'నాన్నా....నాకు ఈ అమ్మవద్దు-ఇంకో అ కావాల'ని అడగడం ఈయన నవ్వడం కమ మూతి విరవడం పరిపాటి అయిపో ంది.

ాకు యింకో అమ్మ కావాలి నాన్నా" విశ ధాన్ని రెండు చేతుల్తో కుదుపుతూ మళ్లీ అడిగాడు బుజ్జిగాడు.

ందుకురా నాన్నా...." బుగ్గ చిదుము అడిగాడు విశ్వనాథం.

"చూడు అమ్మ ఈ పిచ్చిచొక్కా తొడిగింది. నాకు ఆ బొమ్మలచొక్కా కావాలంటే అది యెక్కడికైనా వెళ్ళినప్పుడు తొడుక్కోవాలని నాకు ఇవ్వలేదు. నాకు యీ అమ్మవద్దు. వేరే అమ్మ కావాలి....ఊ...." మళ్లీ గారాలు పోయాడు బుజ్జిగాడు.

"మరి ఏ అమ్మని ఇంటికి తెస్తే బావుంటుందో నువ్వే చెప్పు."

"మొన్న మనింటికి ఎర్రచీర కట్టుకుని ాలే... ఆవిడ చాలా బావుంది నాన్నా.... ఆవిడను అమ్మగా చేసుకురా...."

బుజ్జిగాడు ఇలా మాట్లాడతాడని ఊహించని విశ్వనాథం వాడి తెలివితేటలకు మురిసిపోయి యెత్తుకుని ముద్దాడాడు.

"బాగానే వుంది మీ వరస. ఆమె యీసారి మనింటికి వచ్చినప్పుడు ఆమె ముందు ఇలా అన్నాడంటే మళ్లీ మనింటికి రారు సరికదా ఆమె మొగుడు మీ మీదికి యుద్ధానికి వస్తాడు...." విశ్వనాథాన్ని కసురుకుంది కమల.

"నీకేం....నాకు ఆ అమ్మే కావాలి. ఆ అమ్మను తీసుకురా నాన్నా...." బుజ్జిగాడు, విశ్వనాథం మెడచుట్టూ చేతులువేసి అడిగాడు.

"వెధవా....నీకు రోజు రోజుకీ ముదర కబుర్లు ఎక్కువవుతున్నాయి." బుజ్జిగాడి వీపుమీద రెండు అంటించింది కమల. వాడు రాగాలాపన ఎత్తుకున్నాడు.

"చంటిపిల్లవాడిని ఎందుకలా కొడ్తావ్? వాడికేం తెలుసని?"

"ఈ ముదరకబుర్లన్నీ మీరే వాడికి నేర్పిస్తున్నారు" కమల మూతి ముడుచుకుంది.

విశ్వనాథం విరగబడి నవ్వాడు.

* * *

ఆఫీసు నుండి ఇంటికి వచ్చిన విశ్వనాథం విడిచిన చెప్పుల్ని విసురుగా ఒక మూలకి తన్నేశాడు.

"వెధవ!....ఎంత పొగరు!!....తన గదికి పిలిచి ఆ లేడీ టైపిస్టు ముందు నేను పని చెయ్యననీ నాకు డిసిప్లిన్ లేదనీ తిడతాడా? దారికాచి రెండు తంతేగానీ తిక్క కుదరదు వెధవకి...." గొణుక్కోసాగాడు.

"మళ్ళీ మీ ఆఫీసరేమైనా తిట్టాడా?...." కమల అడిగింది.

"కాఫీ తీసుకురా...." కసురుగా అన్నాడు విశ్వనాథం. కమల వంటింట్లోకి వెళ్లింది.

"నాన్నా.... నాకు చాకలెట్లు తెచ్చావా?" బుజ్జిగాడు ఒళ్లో కూర్చోబోయాడు.

"ఉండరా నువ్వాకడివి...." ంటూ వాడిని కిందికి దించేశాడు.

"చాకలెట్లు తెచ్చా...."

"తేలేదురా ..." అరిచాడు అసలే కాగ్గా వున్న విశ్వనాథం.

"అనవసరంగా వాడిమీదెందుకు విసుక్కుంటారు! ...." వంటింట్లోంచి కా తీసుకొచ్చిన కమల కప్పు భర్తకి అందిస్తూ ంది.

బుజ్జిగాడు కాస్సేపు బిక్కముఖంతో విశ్వనాథం వైపు చూశాడు.

"అమ్మ ..."

"ఏమ్మా....నాన్నగారు తిట్టారా?"

"ఊ ... నాకు యీ నాన్నవద్దు .. వేరే నాన్నను తీసుకురా అమ్మా ...."

కాఫీ తాగుతున్న విశ్వనాథం ఉక్కి పడ్డాడు.

"తప్పమ్మా.... అలా అనకూడదు. నాన్న చాల మంచి కదా...." కమల బుజ్జిగాడిని




యెత్తుకుంది.

"ఏంకాదు....నాకు యీ నాన్న వద్దు. నిన్న మనింటికి వచ్చిన అతన్ని తెచ్చుకుందామే.... అతను బావుంటాడు. నీతో నవ్వుతూ మాట్లాడతాడు. నాన్నలా తిట్టడు. నాక్కూడా చాకలేట్లు కొనిపెడతాడు .... ఆ నాన్నని తీసుకురా అమ్మా ...." బుజ్జిగాడు గారాలు గుడిచాడు.

విశ్వనాథంకి పొరబోయి దగ్గుతెర వచ్చేసింది. □

